జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - వర్కింగ్ ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 4-12-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 183 పేజీలు: 8 వెల : రూ.7

* 36 ఏళ్లకే పార్లమెంటు ముందు వరుసలో...
* కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి రామ్మోహన్ నాయుడు అరుదైన రికార్డు
* ప్రధాని మోదీ, ప్రతిపక్ష నేత రాహుల్, కీలక మంత్రులతో సహా తొలి వరుసలో సీటు కేటాయించిన స్పీకర్
* తెలుగు వారికి, శ్రీకాకుళం ప్రజలకు దక్కిన గౌరవం
* గతంలో తండ్రి.. నేడు తనయుడు
* తండ్రిని మించిన తనయుడిగా ఖ్యాతి



# కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడికి.. అరుదైన గౌరవం

శ్రీకాకుళం, డిసెంబర్ 3 (వార్త): భారత ప్రజాస్వామ్య దేవాలయం లోక్‌సభలో తెలుగు వారికి అరుదైన గౌరవం దక్కింది. దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, హెూంశాఖ మంత్రి అమిత్‌షా లతో పాటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సరసన ముందు వరుసలో కూర్చునే అపూర్వ అవకాశం శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు దక్కించుకున్నారు. ఈ మేరకు స్పీకర్ ఓంబిర్లా కార్యాలయం 18వ లోక్‌సభ సీట్ల కేటాయింపునకు సంబంధించి మంగళవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. అధికార పక్షం ఎన్డీఏ నుంచి కేవలం ఆరుగురికి మాత్రం ఈ ఘనత దక్కగా.. వారందరిలో 36 ఏళ్ల పిన్న వయస్సు వ్యక్తి రామ్మోహన్ నాయుడు మాత్రమే కావడం గమనార్హం. కేంద్ర కేబినెట్‌లో కీలకమైన శాఖలు, టాప్-10 నేతలకు మాత్రమే ఈ విధంగా అవకాశం కల్పిస్తారు. గతంలో 9వ ప్రధానమంత్రిగా సేవలందించిన పీవీ నర్సింహారావు, అనంతరం యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి, ఉపాధి కల్పనాశాఖ మంత్రిగా కింజరాపు ఎర్రంనాయుడు ఈ ఘనత సాధించారు. వారి తరువాత రాష్ట్రం నుంచి పలువురికి కేబినెట్‌లో స్థానం దక్కినా.. ముందు వరుసలో చోటు దక్కలేదు. ఎర్రంనాయుడు తరువాత ఆయన కుమారుడు కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆ రికార్డు దక్కించుకోవడం గమనార్హం.

## తండ్రిని మించిన తనయుడు...

వరుసగా మూడుసార్లు శ్రీకాకుళం జిల్లా ఎంపీగా కింజరాపు రామ్మోహన్‌నాయుడు గెలుపొందారు. 2014, 2019, 2024లో వరుసగా అత్యధిక మెజార్టీని సాధించారు. ఏదేనా అంశంపై రామ్మోహన్‌నాయుడు ప్రసంగిస్తే పార్లమెంట్‌లోని ఉభయ సభలు కూడా సైలెంట్ అవుతాయి. ఆయన ఏం మాట్లాడుతున్నాడన్నది అందరూ నిశితంగా గమనిస్తారు. చక్కటి వాగ్ధాటితో, ఎవరినీ నొప్పించకుండా, సూటిగా అంశంపై సభ దృష్టికి తీసుకువెళ్లడంలో ఆయనను మించిన వారు లేరు. తెలుగు, ఇంగ్లీషు, హిందీ భాషల్లో అనర్గళంగా స్పష్టంగా మాట్లాడే సత్తా ఉన్న నాయకుడు. గతంలో ఎంపీ కింజరాపు ఎర్రన్నాయుడు ఢిల్లీలో ఉన్నప్పుడు శ్రీకాకుళం జిల్లా నుంచి ఎవరు వచ్చినా అప్యాయంగా పలకరించి వారి సమస్యను తెలుసుకుని సంబంధిత శాఖ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేవారు. ఎర్రన్న కుమారుడిదే అదే బాట. పౌరవిమానయాన శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులను పరుగులు పెట్టిస్తున్నారు. శ్రీకాకుళం జిల్లాకు కార్గో ఎయిర్‌పోర్టును తీసుకువచ్చేందుకు శ్రమిస్తున్నారు. శ్రీకాకుళం జిల్లా యువతకు ఏవీయేషన్ రంగంలో ఉద్యోగాలు సాధించేలా ఆసక్తి పెంచుతున్నారు. జిల్లా సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావిస్తూ పరిష్కరించేలా తనవంతు కృషి చేస్తున్నారు. శ్రీకాకుళం జిల్లాలో రైల్వేస్టేషన్ల అభివృద్ధికి సహకారం అందిస్తున్నారు.

### సౌదీలో చిక్కుకున్న కార్మికులను
## స్వదేశానికి తీసుకురండి
**కేంద్ర విదేశాంగ శాఖ మంత్రిని కోరిన విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు**



ఉపాధి నిమిత్తం విదేశాలకు వలస వెళ్లి, మోసపూరిత యాజమాన్యాల చేతిలో చిక్కుకున్న శ్రీకాకుళం జిల్లాకు చెందిన కార్మికులను తిరిగి స్వదేశానికి తిరిగి తీసుకు వచ్చేందుకు కృషి చేయాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కోరారు. ఈ మేరకు కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌ను ఢిల్లీలో మంగళవారం కలిసి, వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా నుంచి సౌదీ అరేబియా వెళ్లిన 22 మంది యాజమాన్యం మోసపూరిత వైఖరితో గత రెండు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తినేందుకు ఆహారం సైతం లేకపోవడంతో అల్లాడుతున్నారని, శ్రీకాకుళం జిల్లాలోని బాధిత కుటుంబాలు సైతం ఎంతో ఆందోళనగా ఉన్నారని వివరించారు. సమస్యపై వెంటనే చొరవ కల్పించుకోవడంతో పాటు కార్మికులను క్షేమంగా స్వదేశానికి తిరిగి తీసుకు వచ్చేందుకు కృషి చేయాలని కోరారు. అలాగే బాధితులకు సత్వర సాయం అందించేలా సౌదీలోని భారత ఎంబసీకి సమాచారం అందించాలని విన్నవించారు. దీనిపై జైశంకర్ సానుకూలంగా స్పందించారు.



## ఇది తెలుగు వారికి దక్కిన గౌరవం

పార్లమెంటులో ముందు వరుసలో కూర్చునే అపూర్వ అవకాశం లభించడం పట్ల కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు స్పందిస్తూ తెలుగు వారికి, శ్రీకాకుళం జిల్లా ప్రజలకు దక్కిన అరుదైన ఘనతని అభివర్ణించారు. తనను ఈ స్థానానికి తీసుకు రావడంలో ఎంతో ప్రోత్సాహం అందించిన ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబునాయుడు, ప్రధానమంత్రి నరేంద్రమోదీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## లొద్దపుట్టి వాసులకు క్యాన్సర్ పరీక్షలు

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 3(వార్త):** మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రి సహకారంతో లొద్దపుట్టిలో మంగళవారం నిర్వహించిన వైద్య శిబిరంలో మహిళలకు గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ పరీక్షలు, మగ వారికి నోటి క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. క్యాన్సర్ లక్షణాలు కలిగిన రోగులను తుది పరీక్షలు, వైద్య సేవలకు విశాఖలోని ఆసుపత్రికి తరలించారు. కార్యక్రమంలో సీడాప్ మాజీ చైర్మన్ సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి, ఆశి దాలయ్య రెడ్డి, ఆనంద్, నాగరాజు, తేజ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# ఉద్దానంలో ఎయిర్‌పోర్టు వద్దు

**మందస, డిసెంబర్3(వార్త):** పచ్చటి ఉద్దానంలో విధ్వంసకర కార్గో ఎయిర్ పోర్టు నిర్మాణాలను చేపట్టవద్దని రైతు, మహిళా, విద్యార్థి, యువజన ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. మందస మండలంలోని రాంపురం, గంగువాడ గ్రామాల రైతులకు వారు సంఘీభావాన్ని ప్రకటించారు.



అనంతరం ప్రజా సంఘాల నాయకులు సీహెచ్ వేణుగో పాల్, ఎస్.నారాయణస్వామి, పి.ఆరే లమ్మ, కొన్న శ్రీనివాసరావు, సీహెచ్ రవి మాట్లాడుతూ ఏ అభివృద్ధి పను లను చేపట్టినా ప్రజా ప్రయోజనం, వారి ఆమోదం పరిగణనలోకి తీసుకుని పాలకులు ఆలోచన చేయాలని, ప్రజల జీవనాధారాన్ని ధ్వంసం చేసే ఎయిర్ పోర్టు నిర్మాణాన్ని చేపట్టడం సరికాదన్నారు. ప్రజలు తమ నిరసన తెలుపుతున్న వాస్తవాన్ని ప్రభుత్వం గమనించాలని వారు కోరారు.

ఉద్దానంలోని రైతు లు, ప్రజలు తమ జీవనాధారాన్ని ధ్వం సం చేసే ఎయిర్‌పోర్టు నిర్మాణం వద్దని వ్యతిరేకిస్తూ పోరాట బాటను పట్టారని తెలిపారు. ప్రజల భూములకు నష్టపరిహారాన్ని లెక్కించడానికి బదులు ప్రజల జీవనాధారాన్ని ధ్వంసం చేస్తున్నామనే స్పృహతో ప్రభుత్వం వ్యవహరించాలని సూచించారు. ప్రజాందోళన ఉధృతం కాకముందే ప్రభుత్వ నిర్ణయాన్ని ఉప సంహరించుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో తీర ప్రాంత భూ పరిరక్షణ కమిటీ కన్వీనర్ కొమర వాసు, నాయకులు సీహెచ్ గున్నయ్య, ఎన్.పరశురాం, ఎం.సంతోష్, బి.లక్ష్మణ్, జి.లోకనాథం, పెద్ద ఎత్తున గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# మెనూ తప్పనిసరిగా అమలు చేయాలి



**మెళియాపుట్టి, డిసెంబర్ 3(వార్త):** ఆశ్రమ పాఠశాలల్లో మెనూ తప్పనిసరిగా అమలు చేయాలని సీతంపేట ఐటీడీఏ యశ్వంత్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన పెద్ద లక్ష్మీపురం ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతి గదులను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. సకాలంలో సిలబస్‌ను సైతం పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు.

విద్యార్థులకు పాఠ్యాంశాలకు సంబంధించిన పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అనంతరం పాఠశాలలోని మరుగుదొడ్లను పరిశీలించారు. ప్రతిరోజూ పరిశుభ్రం చేయించాలని హెచ్ఎంకు సూచించారు. ఆయన వెంట అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

**మందస, డిసెంబర్ 3(వార్త):** మాదక ద్రవ్యాలకు యువత బానిస కావద్దని, దీంతో జీవితాలు నాశనమవుతాయని కాశీబుగ్గరూరల్ సీఐ ఎం.తిరుపతిరావు కోరారు. అంబుగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగవారం ఆయన మాదక ద్రవ్యాలతో కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహనా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు దారి వైపు పయనించకూడదన్నారు. నేర ప్రవత్తి కలిగితే చర్యలు కూడా కఠినంగా ఉంటాయని



హెచ్చరించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ కె.ఢిల్లేశ్వరరావు, ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై అప్రమత్తం

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 3(వార్త):** రత్తకన్న హైస్కూల్ ఆవరణలో యువసూర్య చారిటబుల్ ట్రస్ట్‌చైర్మన్ న్యాయవాది ఎం.రాంబాబు ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలతో కలిగే అనర్థాలు, సైబర్ నేరాలపై విద్యార్థులు, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీవీ పావనికుమారి, ఉపాధ్యాయుడు రవీంద్రబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజం పట్ల బాధ్యతగా మెలగాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాదులు సీతయ్య, దక్కత కృష్ణమూర్తి రెడ్డి, చిన్ని బైరి, ప్రేమ్‌సాయి, కె.ధర్మరాజు, సునీల్, స్కూల్ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





**సంతబొమ్మాళి, డిసెంబర్ 3(వార్త):** సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని నౌపడ ఎస్ఐ నారాయణస్వామి తెలిపారు. మంగళవారం ఆయన సంకల్పం కార్యక్రమంలో భాగంగా నౌపడలో గ్రామస్తులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. సైబర్ మోసాలకు గురికాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. మాదకద్రవ్యాలను వినియోగిస్తే జీవితాలు నాశనం అవుతాయన్నారు. అర్హత లేకుండా యువత ద్విచక్ర వాహనాలు నడపరాదని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## పృథ్వీ కుటుంబానికి చేయూత

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 3(వార్త):** తిప్పనపుట్టుగ గ్రామానికి చెందిన తిప్పన పృథ్వీ రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఆ కుటుంబం రోడ్డున పడిపోయింది. దీంతో ఆ కుటుంబానికి నర్తు ప్రేమ్‌కుమార్ రూ.10వేల ఆర్థికసాయం చేశారు. నరేంద్ర యువసేన వారు రూ.10వేలు అందించారు. ఈ మొత్తాన్ని పృథ్వీ తల్లి అన్నపూర్ణకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిప్పన దాలయ్య రెడ్డి, రత్నాల తారకేశ్వర్‌రావు, కామేష్, మజ్జి దేవ్, ఎన్ఎస్ఆర్ సోషల్ రెస్పాన్స్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

## 7న హరిపురంలో రక్తదాన శిబిరం

**మందస, డిసెంబర్ 3(వార్త):** మందస మండలం హరిపురంలో గల శాతవాహన విద్యాసంస్థల్లో ఈ నెల7న రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు శ్రీపవన పుత్ర సేవాసంస్థ ప్రతినిధులు తెలిపారు. తమ సంస్థ ఆరవ వార్షికోత్సవం సందర్భంగా ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని, శిబిరాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## దుప్పట్లు పంపిణీ



**ఇచ్ఛాపురం, డిసెంబర్ 3(వార్త):** డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఫౌండేషన్ సహకారంతో మంగళవారం ఇచ్ఛాపురంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో చలి తీవ్రత పెరుగుతుండడంతో వృద్ధులు ఇబ్బందులు పడకుండా వారికి వీటిని అందించారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఫౌండేషన్ సేవలు అభినందనీయమని పలువురు కొనియాడారు.

## గ్రామాల్లో పొలం పిలుస్తోంది

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 3(వార్త):** మండపల్లి, పురుషోతపురం గ్రామాల్లో మంగళవారం పొలంపిలుస్తోంది నిర్వహించారు. రైతులకు రబీ కాలానికి అను కూలమైన పంటలు, వాటి యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. రబీ పంట బీమా, ధాన్యం కొనుగోలు విధి విధానాలు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు కె.జగన్‌మోహన్‌రావు, మండల వ్యవసాయ అధికారి టి.భార్గవి, అగ్రికల్చర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక



## బాలికల సంరక్షణ అందరి బాధ్యత

**మెళియాపుట్టి, డిసెంబర్ 3(వార్త):** బాలికల సంరక్షణపై ప్రతి ఒక్కరూ మరింత బాధ్యతతో వ్యవహరించాలని ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా అన్నారు. మెళియాపుట్టిలోని ఉపాధ్యాయ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన కిషోరి వికాసంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి మహిళకు ఆరోగ్యకరమైన భవిష్యత్తు అందించడానికి ఇదో చక్కని వేదికని అన్నారు. సమావేశంలో పాతపట్నం సీడీపీవో విమలారాణి, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, అంగన్‌వాడీలు, ఆరోగ్య కార్యకర్తలు, వెలుగు సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే శిరీష ఆశీస్సులతోనే డైరెక్టర్

**మందస, డిసెంబర్ 3(వార్త):** ఎమ్మెల్యే గౌతు శిరీష ఆశీస్సులతోనే కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరక్టర్ పదవి దక్కిందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు భావన దుర్యోధన అన్నారు. కార్పొరేషన్ డైరక్టర్‌గా ఆయన మంగళవారం విజయవాడలో ప్రమాణ స్వీకారం చేసిన ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా దుర్యోధన ఫోన్‌లో స్థానిక విలేఖరులతో మాట్లాడారు. తనపై ఉంచిన నమ్మకాన్ని బాధ్యతతో నెరవేర్చుతానన్నారు. రాష్ట్ర డైరక్టర్ పదవి రావడానికి కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు, ఎమ్మెల్యే గౌతు శిరీషకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రమాణ స్వీకారంలో ఏపీటీపీసీ రాష్ట్ర ఛైర్మన్ వజ్జ బాబురావు, నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్, కళింగ్ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ రోణంకి కృష్ణంనాయుడు, రట్టి లింగరాజు, లబ్బ రుద్రయ్య, ముదుమంచి నవీన్ కుమార్, ముంజేటి చంద్రశేఖర్, తమ్మినేని ధనుంజయ, దేబాసిస్ పండా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శత శాతం ఉత్తీర్ణతకు కృషి చేయండి



**మెళియాపుట్టి, డిసెంబర్ 3(వార్త):** పదో తరగతిలో శత శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రణాళికా బద్ధంగా ముందుకుసాగాలని జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్య అన్నారు. మెళియాపుట్టిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించారు. మధ్యాహ్నభోజనాల తయారీ, తరగతి గదులు, మరుగుదొడ్లను పరిశీలించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్యపై దృష్టిని కేంద్రీకృతం చేసి చక్కటి ప్రతిభ కనపరిచి సత్ఫలితాలు సాధించాలన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, మెనూ అమలు సక్రమంగా నిర్వహించేలా దృష్టి సారించాలన్నారు. అనంతరం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా మెళియాపుట్టిలోని జిల్లా పరిషత్ పాఠశాలలోని భవిత కేంద్రాన్ని సందర్శించి, కేక్ కట్ చేసి పిల్లలకు మిఠాయిలు తినిపించారు. ఆయన వెంట డైట్ ప్రిన్సిపాల్ భారతమ్మ, వేణుగోపాల్, లీలా మోహన్, మండల విద్యాశాఖ అధికారులు దేవేందర్ రావు, మల్లారెడ్డి పద్మనాభ రావు, ఎస్ఎంసీ చైర్మన్ చిన్నబాబు,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు.

## అగ్నికుల క్షత్రియ సంఘం అభివృద్ధికి కృషి

పలాస, డిసెంబర్ 3(వార్త): అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ కుత్తుం లక్ష్మణకుమార్‌ను మంగళవారం గురుదాసుపురంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నికుల క్షత్రియుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కూటమి ప్రభుత్వం అగ్నికుల క్షత్రియులకు సముచిత స్థానం కల్పిందన్నారు. ఇందుకు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, మంత్రి అచ్చెన్నాయుడు, కేంద్ర మంత్రి రామ్మోహన్నాయుడుకు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. కార్యక్రమంలో పలాస మండల తెలుగు యువత అధ్యక్షుడు కిక్కర ఢిల్లీరావు, గర్తం తులసీరావు, మామిడి అప్పారావు, మామిడి కమలమ్మ సార జోగారావు, టీడీపీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పీహెచ్‌సీల్లో మందులు అందుబాటులో ఉండాలి

**మెళియాపుట్టి, డిసెంబర్ 3(వార్త):** ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలని సీతంపేట ఐటీడీఏ పీవో యశ్వంత్‌కుమార్‌రెడ్డి అన్నారు. మెళియాపుట్టి, చాపర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆసుపత్రిలో గర్భిణులకు సంబంధించిన గదుల మరమ్మతులకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డెలివరీల సంఖ్యను పెంచాలని సూచించారు. పీహెచ్‌సీలో ఉన్న విద్యుత్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకొంటామన్నారు. ఆయన వెంట అధికారులు, వైద్యాధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.







# శిధిలావస్థలో ఆమదాలవలస వంతెన

**(ఆమదాలవలస)**

శ్రీకాకుళం-పాలకొండ రహదారిలో ఉన్న వంతెన నిర్వహణ లోపంతో శిథిలావస్థకు చేరుకుందని ప్రయాణికులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ వంతెన ఆమదాలవలసలోని ఎన్టీఆర్ విగ్రహం కూడలి నుంచి వైఎస్సార్ కూడలి వరకు విస్తరించి ఉంది. వంతెన పైభాగంలో ఇరువైపులా ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలు అల్లుకుపోయాయి. దీంతో విష సర్పాల సంచారం అధికంగా ఉండడంతో రాత్రి వేళల్లో పాదచారులు భయపడుతున్నారు. వంతెన దిగువ భాగంలో టన్నెల్ వద్ద గోడలు శితిలావస్థకు చేరుకోవడంతో గోడలు పెచ్చులూడి, ఇనుప చువ్వలు బయటకు వస్తుండడంతో స్థానికులు, ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ధికారులు స్పందించి వంతెనకు మరమ్మతులు చేయించి, సక్రమంగా నిర్వహణ బాధ్యతలు చేపట్టాలని వారంతా కోరుతున్నారు.



# కిడ్నీ హాస్పిటల్‌ను సద్వినియోగం చేసుకోండి



**పలాస, డిసెంబర్ 3(వార్త):** రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో మంగళ వారం పలాస లీగల్ సెల్ సర్వీస్ అథా రిటీ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి మాధురి అధ్యక్షతన బార్ అసోసియేషన్ వారు పలాసలోని కిడ్నీ హాస్పిటల్‌ను సందర్శించారు. రోగులకు అందుతున్న చికిత్స వివరాలు అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా జడ్జి మాధురి మాట్లాడుతూ ఈ హాస్పిటల్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. డయాలసిస్ వార్డును సందర్శించి, అక్కడ సేవలందిస్తున్న వైద్యు లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ఆర్ఎం డాక్టర్ కూన మోహనరావు, అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అల్లు పద్మజ, నెఫ్రాలజిస్ట్ రాకేష్, బార్ అసోసియేషన్ సెక్రటరీ పిండి వెంకట్రావు, జాయింట్ సెక్రెటరీ అనిల్‌రాజు, ఉపాధ్యక్షుడు ఫయాజ్ అ హ్మద్, న్యాయవాదులు కోత రజనీకు మార్, రవికుమార్, చిట్టిబాబు, శ్యామ్, దేవరాజు, కోర్ట్ కానిస్టేబుల్ నారాయ ణ, విజయ్, హాస్పిటల్ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

## కాళింగ సంక్షేమానికి కృషి చేస్తాం

*** విజయవాడలో కొలువుదీరిన కళింగ కార్పొరేషన్ కార్యవర్గం**
*** ఘనంగా ప్రమాణస్వీకారాలు * హాజరైన ఎమ్మెల్యేలు కూన రవికుమార్, బగ్గు రమణమూర్తి**

**శ్రీకాకుళం, డిసెంబర్ 3 (వార్త):** కూటమి ప్రభుత్వంలో నూతనంగా ఏర్పడిన కాళింగ కార్పొరేషన్ కార్యవర్గం విజయవాడలోని బీసీ భవన్‌లో మంగళవారం బాధ్యతలు చేపట్టింది. నరసన్నపేట నియోజకవర్గానికి చెందిన రోణంకి కృష్ణం నాయుడు కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అతిపెద్దదైన కళింగ సామాజిక వర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అవకాశాన్ని కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఆయనతోపాటు 15మంది డైరెక్టర్లలో పదిమంది బాధ్యతలు చేపట్టారు. ఇచ్ఛాపురం నియోజకవర్గం నుంచి బార్ల చిన్నబాబు తెలుగుదేశం పార్టీ డైరెక్టర్‌గా,



లోళ్ల రాజేష్ జనసేన పార్టీ నుంచి ప్రమాణస్వీకారం చేశారు. కళింగ కార్పొరేషన్ కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్, నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి హాజరై, సభ్యులకు అభినందనలు తెలిపారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## విద్యతోనే అభివృద్ధి

**మెళియాపుట్టి, డిసెంబర్ 3(వార్త):** విద్యతోనే అభివృద్ధి సాధ్యమని సీతంపేట ఐటీడీఏ పీవో యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. మెళియాపుట్టిలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రహరీ, సీసీ రోడ్డు నిర్మాణానికి మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, నాయకులు,అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.






**మందస, డిసెంబర్ 3(వార్త):** ప్రత్యేక అవసరాల పిల్లలకు ప్రభుత్వం చేయూత అందిస్తోందని పలువురు వక్తలు అన్నారు. హరిపురంలోని జడ్పీహెచ్ఎస్ ప్లస్ ఉన్నత పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగ పిల్లల్లో ప్రత్యేక నైపుణ్యాలును వెలికితీస్తూ వారికి తర్ఫీదు ఇస్తే కచ్చితంగా వారు ఫలితాలను పొందగలుగుతారన్నారు. వీరికి పరికరాల పంపిణీ, ప్రత్యేక రాయితీలు, స్కాలర్‌షిప్స్, ప్రత్యేక రవాణా సదుపాయం ప్రభుత్వం అందిస్తోందన్నారు. అనంతరం పిల్లలకు డ్రాయింగ్, వివిధ ఆటలు పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారు.

కార్యక్రమంలో ఎంఈవో ఎం. లక్ష్మణరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గవర ఉమారాజు, సర్పంచ్ జగన్నాథపురం పురుషోత్తం, డాక్టర్ మట్ట ఖగేశ్వరరావు, ఉపాధ్యాయుడు జి.కో దండరావు, ఐఈడీ ఉపాధ్యాయులు కిల్లి ప్రసాదరావు, బమ్మిడి అంబిక, కేర్‌టేకర్ కె.ఉషారాణి, సీఆర్ఎం టీలు జానకిరాం, లక్ష్మణరావు, ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**పలాస, డిసెంబర్ 3(వార్త):** సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో పలాసలోని భవిత కేంద్రంలో మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం జరిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.వసంతకుమార్, ఈవో పీఆర్‌డీ ఎం.వైకుంఠరావు, ఎంఈవోలు సీహెచ్ శ్రీనివాసరావు, సీహెచ్ సత్యం, హెచ్ఎం సాయి, భవిత కేంద్రం సిబ్బంది బి.రవి, శ్రీనివాస్, ఎస్.ఆనంద్, ఈ.భారతి తదితరులు పాల్గొన్నారు.




# ప్రత్యేక అవసరాల పిల్లలకు ప్రభుత్వం చేయూత



**ఇచ్ఛాపురం, డిసెంబర్ 3(వార్త):** ముత్యాలమ్మ పేట స్కూల్‌లో ఉన్న భవిత కేంద్రంలో మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖాదికారి కె.అప్పారావు, ప్రభుత్వ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు నెయ్యిల విశ్వనాథం, ప్రధానోపాధ్యాయులు శివకుమార్, ఫిజియో థెరపిస్టు అమూల్య, సహిత ఉపాధ్యాయులు తేజేశ్వరరావు, సూర్యం, సోమేష్ అరుణ పాల్గొన్నారు.

**వంగర, డిసెంబర్ 3(వార్త):** వంగరలోని భవిత కేంద్రంలోని ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా మండల విద్యాశాఖాధికారి వై. దుర్గారావు, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ వై.రామకృష్ణ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులు ప్రభుత్వ సౌకర్యాలను వినియోగించుకోవాలని సూచించారు.ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో స్పెషల్ టీచర్స్ ఆర్ఎల్ నాయుడు, ఎద్దుల సంగోజి, జగన్‌మోహన్‌రావు, చంద్రశేఖర్, సూర్యారావు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.






పలాస, డిసెంబర్ 3(వార్త): దివ్యాంగులు కూడా సామాజిక, కుటుంబ వ్యవస్థలో భాగమేనని, చట్టాలు వారికి కల్పించిన హక్కులను అందరూ గౌరవించాలని ఎంపీడీవో వసంత్‌కుమార్ సూచించారు. మంగళవారం పలాసలో జరిగిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.

జీవితంలో శారీ రక, మానసిక అంతరాలను దివ్యాం గులు ఎదుర్కొంటున్నారని, వారికి చేదోడుగా ఉండాల్సిన బాధ్యత సమా జంలో ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా జిల్లాలో దివ్యాంగుల పేర్లు నమోదు చేయడం జరిగిందని, ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి సుమారు 5,900 మందికు పలు రకాల సేవలు అందించామ న్నారు. 650 మంది దివ్యాంగులకు పాఠశాలల్లో చేర్చించి లైఫ్ స్కిల్స్, ఎడ్యుకేషన్ స్కిల్స్ నేర్పిస్తున్నామన్నారు. దివ్యాంగులపై వివక్షత అనేక చోట్ల నేటికీ కనిపిస్తోందని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరింత బాధ్యతగా తీసుకొని వారికి ప్రేమాభిమానాలు పంచాలన్నారు. కార్యక్రమంలో అధికారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**కొత్తూరు, డిసెంబర్ 3(వార్త):** కొత్తూరులో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం మంగళవారం ఘనంగా జరిపారు. ముఖ్య అతిథిగా మండల వైస్ ఎంపీపీ లోతుగడ్డ తులసీ వరప్రసాద్ హాజరై మాట్లాడారు. దివ్యాంగులు దైవంతో సమానం అన్నారు. దివ్యాంగులకు ఆలోచనా విధానంలో మెండుగా ఉంటారన్నారు. అనంతరం సాయిరాం సేవ సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు దుప్పట్లు, భోజనం పంపిణీ చేశారు. కార్యక్రమంలో లోతుగెడ్డ భగవాన్ దాస్ నాయుడు, శ్రీగౌరి, రూప, ఎంపీపీ సవర సావిత్రమ్మ, ఎంపీడీవో సవర రమేష్, ఎంఈవో శ్రీనివాస రావు, ఏపీఎం తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## బాలికలను చదివించండి



**కొత్తూరు, డిసెంబర్3 (వార్త):** కొత్తూరు మండల పరిషత్ కార్యాల యంలో కిశోరి వికాస శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైస్ ఎంపీపీ లోతుగడ్డ తులసి వరప్రసాద్ రావు పాల్గొని మాట్లాడారు. బాలికల సంరక్షణ, విద్యాబోధన ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. నేటి సమాజంలో బాలికలకు అన్ని రంగాల్లో అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని తెలిపారు. బాలికలు బాలురు కంటే అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సవర సావిత్రి, ఎంపీడీవో నీరజ, ఎంఈఓ తో పాటు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

### విభిన్న ప్రతిభావంతులకు..

# అండగా కూటమి ప్రభుత్వం

- ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకువెళతా
- బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీకి కలెక్టర్‌తో మాట్లాడతా
- శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్
- ఘనంగా విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం



**శ్రీకాకుళం, డిసెంబర్ 3 (వార్త):** విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ వెల్లడించారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలను మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు చాలా ప్రతిభావంతులని, దేనిలోనూ తీసిపోరని అన్ని రంగాల్లో తమ ప్రతిభను కనబరుస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలోనే 4 శాతం రిజర్వేషన్లు పెన్షన్లు పెంపుచేసినట్లు పేర్కొన్నారు. అంతర్జాతీయంగా గేమ్స్ లో రానించాలని, గేమ్స్ లో పాల్గొనాలని తెలిపారు. విభిన్న ప్రతిభావంతులకు టీచర్స్ ఏర్పాటుకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతావ న్నారు. 75 లక్షలతో వివిధ పరికరాలను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఇచ్చినట్లు చెప్పారు. మరో 50 లక్షలతో పరిక రాలు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతుల కోసం ప్రత్యే కంగా గ్రీవెన్స్ ఏర్పాటుకు కలెక్టర్ కు కేంద్ర మంత్రి సూచించినట్లు చెప్పారు. శ్రీకాకుళంలో విభిన్న ప్రతిభావంతులకు కమ్యూనిటీహాలు నిర్మాణానికి కలెక్టర్ దృష్టికి తీసుకువెళతామన్నారు. స్పోర్ట్స్‌లో ఒక రూం ఏర్పాటు చేస్తామన్నారు. స్వయం ఉపాధి కోసం రుణాలు మంజూరుకు చర్యలు చేపడతామన్నారు. కుట్టు మిషన్లు పంపిణీ, టైలరింగ్ శిక్షణ, డెఫ్ అండ్ డం స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆర్టీసీ బస్సు పాసుల ఉన్న సమస్యలు తీరుస్తామని హామీ ఇచ్చారు. 2023-25 బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ కోసం జిల్లా కలెక్టర్‌తో మాట్లాడుతానన్నారు. మూగవారికి శిక్షణ ఇచ్చే టీచర్ నర్మద ను ఔట్ సోర్సింగ్‌పై నియమించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. యుఐడి కార్డులు గూర్చి కలెక్టర్ తో మాట్లాడుతానన్నారు. లాప్‌టాప్‌లు అందిస్తామన్నారు. విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అందరూ గేమ్స్ లో పాల్గొనేటట్లు వారిలో అవగాహన కల్పించాలని ఎడిని కోరారు. ఎల్లవేలలా అందుబాటులో వుంటూ తమ వంతు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు అన్ని రంగాల్లో తమ ప్రతిభను కనబరుస్తున్నట్లు తెలిపారు. లక్ష్యం సాధించాలంటే అంగవైకల్యం అడ్డు రాదని చెప్పారు. విభిన్న ప్రతిభావంతులల్లో ఐఏఎస్ లు ఉన్నారన్నారు. దేశంలో ఐదుగురు బ్లైండ్ ఐఏఎస్ లు ఉన్నట్లు చెప్పారు. విభిన్న ప్రతిభావంతుల దేనిలోనూ తీసిపోరని, ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని, విభిన్న ప్రతిభా వంతులైన విద్యార్థులు తమకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జడ్పీ సీఈవో ఎల్ఎన్ వి శ్రీధర్ రాజ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు ఉన్నత స్థానాల్లో పని చేస్తున్నట్లు చెప్పారు. ఏదైనా సాధించడానికి అంగవైకల్యం అడ్డుకాదన్నారు. విభిన్న ప్రతిభావంతులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె. చెన్నకేశవరావు మాట్లాడుతూ ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ విభిన్న ప్రతిభావంతులు అన్ని రంగాల్లో రానిస్తున్నట్లు చెప్పారు. నైపుణ్యం ఆధారంతో నైపుణ్యతలో శిక్షణ తీసుకొని ఉపాధి అవకాశాలు పొంది ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలన్నారు. సెట్ శ్రీ సిఇఓ ప్రసాదరావు, మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల కోసం ప్రతీ నెల మూడవ శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మీ మీ సమస్యలను గ్రీవెన్స్ లో తెలియజేయాలని కోరారు. విభిన్న ప్రతిభా వంతులు శాఖ సహాయ సంచాలకులు కవిత మాట్లాడుతూ విభిన్న ప్రతిభా వంతులు కోసం ప్రత్యేకంగా గ్రీవెన్స్ ఏర్పాటు చేయడమైనదని, వినతులు స్వీకరించేందుకు జిల్లా కలెక్టర్ హాజరైనట్లు వివరించారు. ఉన్న అవకాశాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విభిన్న ప్రతిభావంతులకు పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. దివ్యాంగుల సంఘం కార్యదర్శి డా. ఎంకె మిశ్రో మాట్లాడుతూ దివ్యాంగులకు ఒక కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఉపాధి అవకాశాలు, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. బ్లైండ్ ఉద్యోగులు అసోసియేషన్ నుండి అప్పలనాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఉద్యోగం పొందినట్లు చెప్పారు. జిల్లాలో బ్లైండ్ స్కూల్ పెట్టేందుకు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. విభిన్న ప్రతిభా వంతుల అసోషియేషన్ నుండి రత్నాల శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ హాలు ఏర్పాటుకు శాసన సభ్యులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, దివ్యాంగులు సమస్యలు తీర్చాలని కోరారు. ప్రతీ దివ్యాంగునికి అంత్యోదయ కార్డులు జారీ చేయవలసినదిగా కోరారు. విభిన్న ప్రతిభావంతులకు ఉపాధి అవకాశాలు కోసం ఉపాధి కోర్సులు ఏర్పాటు చేయాలని చెప్పారు. నకిలీ వికలాంగుల సర్టిఫికెట్లుతో ఉద్యోగాలు, ఫించన్లు పొందుతున్నట్లు చెప్పారు. దీనిపై విచారణ జరుగుతోందన్నారు. విచారణ కమిటీలో దివ్యాంగులకు అవకాశం కల్పించాలని కోరారు. సహాయ సంచాలకులు కవిత మాట్లాడుతూ కమ్యూనిటీ హాలు విషయమై మాట్లడుదామని, బ్యాక్ లాగ్ పోస్టులు విషయం ప్రభుత్వం నుండి ఆదేశాలు వస్తే తదుపరి చర్యలు తీసుకుంటామని వివరించారు. హియరింగ్ అసోషియేషన్ నుండి ఉంగటి సురేష్ మాట్లాడుతూ లాప్ టాప్ లకు ధరఖాస్తులు చేసుకున్నామని లాప్ టాప్ లు మంజూరు చేయాలని కోరారు. స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయాలన్నారు. ఆర్టీసీ బస్సు పాస్ లలో కొన్ని సమస్యలు ఉన్నాయని సమస్యలు తీర్చాలని చెప్పారు. బ్యాక్ లాగ్ ఖాళీ లు భర్తీ చేయాలన్నారు. ముఖ్యమంత్రి పెంచన్లు పెంచినందుకు ధన్యవాదాలు తెలిపారు. బ్లైండ్ ఉద్యోగుల అసోషియేషన్ నుండి మాట్లాడుతూ బ్లైండ్ స్కూల్ ఏర్పాటు చేయాలని కోరారు. దివ్యాంగులు అప్పలనాయుడు, సింహాచలం, రమా, తదితరులు పాటలతో అలరించారు. బెహర మనో వికాస కేంద్రం విభిన్న ప్రతిభావంతులు విద్యార్థులు కోలాటం చేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇటీవల విభిన్న ప్రతిభావంతులకు ఆటల పోటీలు నిర్వహించారు. అందులో గెలుపొందిన వారికి శాసన సభ్యులు గొండు శంకర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం గురుదేవా ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కళ్లేపల్లి ఉషారాణి విభిన్న ప్రతిభావంతులకు వివిధ ఉపకరణాలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్. సన్యాసినాయుడు శాసన సభ్యులు గొండు శంకర్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. పంపిణీలో మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి బి. శాంతి శ్రీ, డిఐపిఆర్ఓ కె. చెన్నకేశవరావు, సహాయ సంచాలకులు కవిత, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఎల్ఎన్ వి శ్రీధర్ రాజ, డిఐపిఆర్ఓ కె. చెన్నకేశవరావు, సెట్ శ్రీ సిఇఓ ప్రసాదరావు, మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి బి. శాంతి శ్రీ, నారాయణరావు, మీడియా ప్రతినిధి శాసపు జోగినాయుడు, సత్యం కన్వీనర్ డాక్టర్ ఎంకె లయన్ మిశ్రో, విభిన్న ప్రతిభా వంతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిజాయితీ

**శ్రీకాకుళం టౌన్, డిసెంబర్3 (వార్త):** విశాఖపట్నం నుంచి శ్రీకాకుళానికి నాన్‌స్టాప్ బస్సులో మంగళవారం సీహెచ్ రమేష్ ప్రయాణిస్తున్నాడు. రమేష్ తన పర్సును బస్సులో పోగొట్టుకున్నాడు. ఆ పర్సు డ్రైవర్‌కు దొరకడంతో దాన్ని స్టేషన్ మాస్టార్‌కు అప్పగించారు. పర్సులో ఉన్న వివరాలు మేరకు పాసింజర్‌కు ఆ పర్సును శ్రీకాకుళం ఒకటో డిపో మేనేజర్ అరమసింహుడు, ఏటీఎం రమేష్, ఎస్ఎం ఎం.పి.రావు, రాజు, పీఆర్ఎస్ ప్రసాద్, సెక్యూరిటీ సిబ్బంది జోగారావు ఆధ్వర్యంలో అందజేశారు. డ్రైవర్ నిజాయితీని ఆర్టీసీ అధికారులతో పాటు ప్రయాణికులు అభినందించారు.

## ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రత్యేక కార్యాచరణ

### జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి




**శ్రీకాకుళం క్రైం, డిసెంబర్ 3(వార్త):** శ్రీకాకుళం నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రత్యేక కార్యచరణతో, సంబంధిత విభాగాల సమన్వయంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడతామని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం సిఎంఆర్, ఎస్ఆర్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ యాజమాన్యం వారి సౌజన్యంతో అందజేసిన స్టాపర్స్, రేడియం జాకెట్లు, మాస్క్, ఎల్ఈడి బ్యాటున్స్‌లను జిల్లా ఎస్పీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ప్రారంభించి పోలీస్ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం పట్టణ డిఎస్పి సిహెచ్ వివేకానంద సిఐలు ఇమాన్యువల్ రాజు , పైడిపు నాయడు ,నాగరాజు సీఎంఆర్ ఎస్ఆర్ సౌత్ ఇండియా షాపింగ్ మాల్ యాజమాన్య ప్రతినిధులు జీవీ రమణ, వెంకటేశ్వర రెడ్డి, రమేష్, రాజేష్,సురేష్ వేణుగోపాల్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# పల్లె పండుగ పనులు వంద శాతం పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**శ్రీకాకుళం, డిసెంబర్ 3 (వార్త):** పల్లె పండుగలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తవ్వాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఎంపీ డీవోలు, డ్వామా, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికా రులతో మంగళవారం ఆయన సమీక్షించారు. పలు మండలాల్లో రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులలో పురోగతి పెంచా లని ఆదేశించారు. వారం రోజుల్లో పనులు మొదలు పెట్టకపోతే కేటాయింపులు రద్దు చేసి, అవసరమైన చోట ఆ నిధుల్ని సర్దుబాటు చేస్తామని స్పష్టం చేశారు. ప్రగతిలో వెనకంజలో ఉన్న పొందూరు, ఎల్ ఎన్ పేట మండల సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. పనులు మొదలు పెట్టడంలో భూసేకరణ, ఇతర అడ్డంకులు తదితర అంశా లపై చర్చించారు. ఈనెల 7వ తేదీ లోపు పనులన్నీ మొదలు పెట్టాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ శనివారం నాటికి రూ.40 కోట్లు బిల్లులు చెల్లించేందుకు సిద్దంగా ఉన్నామని, ప్రస్తుతం రూ.22 కోట్లకు మాత్రమే బిల్లులు వచ్చాయని అన్నారు. రానున్న మంగళవారం నాటికి రూ.50 కోట్లు బిల్లులు చెల్లింపు జరిగేలా అధికారులు త్వరితగతిన పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో డ్వామా పీడీ బి.సుధాకర్ బాబు, జెడ్పీ సీఈవో శ్రీధర్ రాజా, పంచాయతీ రాజ్ ఎస్ఈ నాయుడు పాల్గొన్నారు.



### 7న మెగా పేరెంట్, టీచర్ మీటింగ్

ఈనెల 7వ తేదీన జిల్లాలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం (మెగా పేరెంట్ టీచర్ డే)ను పండుగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టర్ కార్యాలయం నుంచి ప్రతీ వారపు సమావేశంలో భాగంగా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలసి ఆయన జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. మెగా పేరెంట్ -టీచర్ సమావేశ నిర్వహణ ఏర్పాట్లపై ఆయన మాట్లాడుతూ పేరెంట్ -టీచర్ సమావేశం ద్వారా విద్యార్థులను, తల్లిదండ్రులను పాఠశాలలకు దగ్గర చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో పాఠశాలల అభివృద్ధికి దోహదపడే దాతలు, పూర్వ విద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, ప్రజాప్రతినిధులు కూడా భాగస్వామి అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశం ద్వారా పిల్లల చదువు, ప్రవర్తన, క్రమశిక్షణను తల్లిదండ్రులు తెలుసుకోవచ్చన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో డిసెంబర్ నాటికి మంచినీరు, మరుగుదొడ్లు లేని కేంద్రాలు ఒక్కటి కూడా ఉండరాదని స్పష్టం చేశారు. జిల్లాలో మలేరియా, డెంగ్యూ లాంటి కేసులు నమోదు కారాదని స్పష్టమైన విధి విధానాల ప్రకారం వైద్య ఆరోగ్య శాఖ పనిచేయాలన్నారు. పన్నుల వసూళ్లలో పంచాయతీ సెక్రటరీలు అలసత్వం చూపరాదని, సాగినీటి సంఘాల ఎన్నికలు వాయిదా పడ్డాయని త్వరలోనే మరో తేదీని ప్రకటిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కోరాడ త్రినాధ స్వామి, ఐసిడిఎస్ పీడీ బి.శాంతి శ్రీ, సిపిఓ ప్రసన్నలక్ష్మి, డిఆర్డిఏ పీడీ కిరణ్ కుమార్, డిఎంహెచ్ఓ బి.మీనాక్షి, డ్వామా పీడీ బి.సుధాకర్ బాబు, హౌసింగ్ పీడీ బి.నగేష్, అధికారులు హాజరయ్యారు.

Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Working Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546